మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

చేర్యాల, సెప్టెంబర్ 21 : మున్సిపాలిటీలోని 6వ వార్డు పరిధిలోని గడితోటకు చెందిన పుల్లన్నగారి శ్రీకాంత్ ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే పల్లాకు వార్డు కౌన్సిలర్ యాట కనకమ్మయాదగిరి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్‌నర్సయ్య, మాజీ ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్, నాయకులు యాట నాగయ్య, పుల్లన్నగారి రాజు, పుల్లన్నగారి భిక్షపతి తదితరులున్నారు.

మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

విద్యార్థులకు గుణాత్మకమైన విద్య అందించాలి

మిరుదొడ్డి, సెప్టెంబర్ 21 : ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మకమైన విద్య అందించాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. శనివారం మిరుదొడ్డి మండలంలోని అల్వాల-చెప్యాల గ్రామాల శివార్లలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కలిసి మధ్యాహ్న భోజనం చేస్తూ మీకు సక్రమంగా భోజనం పెడుతున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ రఘునందన్ రావుపై విద్యార్థులకు మంచి అభిప్రాయం ఉందని ప్రిన్సిపాల్‌ను అభినందించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పోలీసులు రాజులు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, నాయకులు సూకురి లింగం, కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

నూతన సాంకేతిక అంశాలపై అవగాహన

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 21 : కళాశాల విద్యార్థులకు నూతన సాంకేతిక అంశాలపై టేక్, టెక్కి కంపెనీ అవగాహన కల్పించనున్నట్లు ఇందూరు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వీపీ రాజు తెలిపారు. సిద్దిపేట పట్టణ శివారులోని ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాల, హైదరాబాద్‌కు చెందిన టేక్ అండ్ టెక్కి అనే కంపెనీతో శనివారం అవగాహన ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కంపెనీ కళాశాల విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హ్యాకింగ్, ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, బిగ్ డేటా తదితర అంశాలపై అవగాహన కల్పించనుందని తెలిపారు. కార్యక్రమంలో డీన్ పరశురాములు, పీఆర్‌వో బొడ్డు రఘు, కంపెనీ సీఈవో విజయ్ పాల్గొన్నారు.

ఇందూర్ కళాశాలలో ఎంవోయూ కుదుర్చుకుంటున్న టేక్, టెక్కి ప్రతినిధులు

డ్రైనేజీ సమస్యలు రాకుండా చూడాలి

సిద్దిపేట, సెప్టెంబర్ 21 : అండర్ గౌండ్ డ్రైనేజీలో ఎక్కడ సమస్యలు తలెత్తకుండా సిబ్బంది ఎప్పటి కప్పుడు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ అన్నారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని 20, 23వ వార్డుల్లో పర్యటించారు. అంతకుముందు కోమటి చెరువును సందర్శించారు. 20వ వార్డులో కాల్వపై ఉన్న కల్వర్టు ఎత్తును పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు రాజనర్సు, రియజొద్దీన్, నాయకం లక్ష్మణ్, నాయిని చంద్రం, వంగ తిరుమల్‌రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

పట్టణంలో మురుగు కాల్వను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలి
- ఎక్కువ సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకొని సత్తా చాటుదాం
- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

కార్యకర్తలకు దిశానిర్దేశం

అంతకుముందు కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, హన్మకొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్, సిద్దిపేట జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

హుస్నాబాద్, సెప్టెంబర్ 21 : అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకుంటూ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో పార్టీకి ఎనలేని బలం, బలగం ఉన్నప్పటికీ కొన్ని కారణాలతో గత ఎన్నికల్లో కొద్దిపాటి తేడాతో ఓటమి పాలయ్యామని, దానిని దృష్టిలో ఉంచుకొని కార్యకర్తలు ఏమాత్రం వెనుకడుగు వేయొద్దన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి బీఆర్ఎస్ కార్యకర్తల బలమేమిటో నిరూపించుకుందామన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్) గ్రామ శివారులోని శుభం గార్డెన్స్‌లో బీఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సతీశ్‌కుమార్ మాట్లాడుతూ.. ఇక నుంచి గ్రామ స్థాయి సమావేశాలు నిర్వహించి పార్టీని బలోపేతం చేస్తామన్నారు. రిజర్వేషన్ ఏది వచ్చినా సర్పంచ్, ఎంపీటీసీలను మెజారిటీ స్థాయిలో గెలిపించుకోవడమే లక్ష్యంగా ముందుకు పోదామని కార్యకర్తలకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా ఏమిటో నిరూపించి బీఆర్ఎస్‌తో పాటు కార్యకర్తల ఐక్యత ఏమిటో చాటుదామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, ఎన్ఎల్‌సీఎఫ్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి, మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, మాజీ ఎంపీపీలు లకావత్ మానస, కొక్కుల కీర్తి, అనిత, ప్రభాకర్‌రెడ్డి, ఆకుల వెంకట్, మాజీ జడ్పీటీసీలు భూక్య మంగ, వంగ రవీందర్, మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, పెరుగు నరేందర్‌రెడ్డి, పెసరు సాంబరాజు, మామిడి అంజయ్య, రాజయ్య, పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, నాయకులు దేవేందర్ రావు, కాసర్ల అశోక్‌బాబు, మల్లికార్జున్‌రెడ్డి, క్రాంతిరెడ్డి, పరశురాం, ఆవుల మహేందర్, శ్రీకాంత్, నియోజకవర్గంలోని ఏడు మండలాల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీపై విచారణ

కొండపాక (కుకునూరుపల్లి), సెప్టెంబర్ 21 : వైద్యం వికటించి మహిళ పరిస్థితి విషమమని శనివారం నమస్తే తెలంగాణలో వచ్చిన కథనంపై జిల్లా వైద్యాధికారి ఆనంద్ విచారణకు ఆదేశించారు. ఈ మేరకు కొండపాక మండల వైద్యాధికారి శ్రీధర్, సిబ్బందితో కలిసి మండలంలోని దుద్దెడ ఆర్ఎంపీ ఆంజనేయులు నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని పరిశీలించారు. సదరు ఆర్ఎంపీ ప్రథమ చికిత్స కేంద్రానికి తాళం వేసి ఉండడంతో ఫోన్ చేసి విచారణకు రావాలని కోరగా, తాను అందుబాటులో లేనని సమాధానం ఇవ్వడంతో పాటు కొండపాక పీహెచ్‌సీ వస్తానని తెలిపాడు. దీంతో వైద్యాధికారి ఘటన జరిగిన చోటే విచారణ చేస్తామని, విచారణకు రావాలని ఆదేశించారు. సదరు ఆర్ఎంపీ ప్రథమ చికిత్స కేంద్రం పక్కనే ఉన్న డయోగ్నోస్టిక్ కేంద్రానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు వైద్యం వికటించి హైదరాబాద్‌లోని యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న బాధిత మహిళ కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఘటనకు సంబంధించి పూర్తి స్థాయి విచారణతో నివేదిక సమర్పిస్తామని మండల వైద్యాధికారి శ్రీధర్ తెలిపారు.

దుద్దెడలో విచారణకు వచ్చిన కొండపాక మండల వైద్యాధికారి శ్రీధర్, తదితరులు

హరీశ్‌రావును అడ్డుకోవడం సరైంది కాదు

మిరుదొడ్డి, సెప్టెంబర్ 21 : మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఈ నెల 20న మల్లన్నసాగర్ ప్రాజెక్టు సందర్శనకు వెళ్లిన సమయంలో కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవడం సరైంది కాదని మాజీ వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడు సూకురి లింగం అన్నారు. శనివారం మిరుదొడ్డిలో వారు విలేకరులతో మాట్లాడారు. ఈ ప్రాంత రైతుంగాన్ని ఆదుకోవాలని లక్ష్యంతో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ మల్లన్న సాగర్ ప్రాజెక్టును నిర్మించారని, కాంగ్రెస్ నాయకులు కాదన్నారు. ప్రాజెక్టు నిర్మాణాన్ని చేయకుండా అడ్డుకున్నది కాంగ్రెస్ నాయకులు కాదా అంటూ మండిపడ్డారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కమలాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, నాయకులు బైరయ్య, హైమద్, యాదగిరి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

బురద రాజకీయాలు తగవు

చిన్నకోడూరు, సెప్టెంబర్ 21 : సీఎం రేవంత్‌రెడ్డి కాళేశ్వర్వం ప్రాజెక్టుపై అసత్య ప్రచారం మానుకోవాలని మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నమూండ్ల రామచంద్రం, జంగిటి శ్రీనివాస్ అన్నారు. శనివారం చిన్నకోడూరులో వారు విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుల మీద బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నమూండ్ల రామచంద్రం, జంగిటి శ్రీనివాస్ అన్నారు. శనివారం చిన్నకోడూరులో వారు విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుల మీద బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని, కాళేశ్వర్వం ప్రాజెక్ట్ కూలిపోయిందని నిందలు వేయడం మానుకోవాలని తెలిపారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 21 : లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని డీఈవో శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని విపంచి కళా నిలయంలో సిద్దిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ మేరకు జిల్లాలో 27 మందిని వివిధ విభాగాల్లో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. జిల్లాలో ఉపాధ్యాయులు ఉత్తమ బోధనతో విద్యా ప్రమాణాల పెరుగుదలకు కృషి చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పలువురు లయన్స్ క్లబ్ సభ్యులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సన్మానం పొందిన ఉపాధ్యాయులతో డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి, క్లబ్ సభ్యులు

కాళేశ్వరంపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

సిద్దిపేట, సెప్టెంబర్ 21 : కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్య ఆరోపణలు మానుకోని ప్రాజెక్టు ఫలాలను రైతులకు అందించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని బీఆర్ఎస్ నాయకులు పాల సాయిరాం, ఎడ్ల సోమిరెడ్డి అన్నారు. శనివారం సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఆవినీతి జరిగిందనేది అవాస్తవమన్నారు. గత పార్టమెంట్‌లో అప్పటి ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి అడిగిన ప్రశ్నకు అవినీతి జరగలేదని కేంద్రం చెప్పిన సమాధానమే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సుందర్, నాయకులు పాపయ్య,శ్రీనివాస్‌ముదిరాజ్, సయ్యద్, సాయిచరణ్, రాజు, భాను తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి

జగదేవపూర్, సెప్టెంబర్ 21 : బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేసి సర్దుబాటు ప్రక్రియ చేపట్టాలని శనివారం ఎస్జీటీయూ జిల్లా కార్యదర్శి వేణు ఎమ్మార్సీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్జీటీయూ సంఘం మండల అధ్యక్షుడు అంకం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి రాజేందర్, జిల్లా మహిళా కార్యదర్శులు సంతోశీకుమారి, ఎస్తేర్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు టై, బెల్టులు అందజేత

జగదేవపూర్ సెప్టెంబర్ 21: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం హెచ్ఎం శ్యాంసుందర్‌రావు టై, బెల్టులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు షకీరాబేగం, రాజేశ్వరి, సంతోషికుమారి, మాధవి, కవిత, సునీత తదితరులు ఉన్నారు.

టీపీటీఎఫ్ మండలాల కమిటీ ఎన్నిక

కొండపాక(కుకునూరుపల్లి), సెప్టెంబర్ 21: కొండపాక, కుకునూరుపల్లి మండలాల టీపీటీఎఫ్ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా దుబ్బా రాములు, ప్రధాన కార్యదర్శిగా సౌదం కనకయ్య, జిల్లా కౌన్సిలర్లుగా రామస్వామి, యాదగిరి, యాదయ్య, కుకునూరుపల్లి మండల అధ్యక్షుడిగా కె.రామచంద్రం, ప్రధాన కార్యదర్శిగా ఎరుపుల ఆంజనేయులు, జిల్లా కౌన్సిలర్‌గా కొండె మల్లారెడ్డితో పాటు పలువురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పొష్టికాహారంతోనే ఆరోగ్యం సంపూర్ణం

మిరుదొడ్డి, సెప్టెంబర్ 21 : పొష్టికాహారంతోనే ఆరోగ్యం సంపూర్ణమని దుబ్బాక సీడీపీవో ఎల్లయ్య, మిరుదొడ్డి ఎంపీడీవో గంగుల గణేశ్ రెడ్డి అన్నారు. శనివారం మిరుదొడ్డిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మహోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం పంపిణీ చేసే ఆహార పదార్థాలను అర్హులకు అందేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, అధికారులు, మాతృ మూర్తులు పాల్గొన్నారు.

తీగుల్‌లో..

జగదేవపూర్, సెప్టెంబర్ 21: మండల పరిధిలోని తీగుల్ పంచాయతీ కార్యాలయంలో పొష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సీడీపీవో సరిత హాజరై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు రజిత, సునీత, హెచ్ఎం అనసూయ, ఉపాధ్యాయులు నాగరాజు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

జనార్దన్ మృతికి ఎమ్మెల్యే సంతాపం

వీరబత్తిని జనార్దన్(ఫైల్)

సిద్దిపేట, సెప్టెంబర్ 21 : సిద్దిపేట పట్టణానికి చెందిన పార్టీ సీనియర్ నేత మాజీ వైస్ ఎంపీపీ వీరబత్తిని జనార్దన్ మృతికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ.. జనార్దన్ పార్టీ ఆవిర్భావం నుంచి ఆత్యంత కీలకంగా వ్యవహరించారన్నారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌తో పాటు నాకు ఎంతో ఆత్మీయుడన్నారు. సిద్దిపేట వైస్ ఎంపీపీగా ఎనలేని సేవలు అందించారన్నారు. ఆయన మృతి ఎంతో బాధాకరమన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

చేర్యాల, సెప్టెంబర్ 21 : మండలంలోని ముస్త్యాల గ్రామ తెలంగాణ ఆదర్శ పాఠశాలలో వివిధ సబ్జెక్టుల్లో గంటల ప్రాతిపదికన బోధించేందుకు అర్హులైన అభ్యర్థులు ఈ నెల 23 సాయంత్రం 4గంటల్లోపు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నరేందర్‌రెడ్డి కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తెలుగు (టీజీటీ), హిందీ (టీజీటీ), ఇంగ్లిష్(టీజీటీ), బాటనీ (పీజీటీ) బోధించేందుకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పోస్టులకు బ్యాచిలర్ డిగ్రీతో పాటు బీఎడ్ పూర్తి చేసి టెట్ క్వాలీఫై అయి ఉండాలన్నారు. పీజీటీ పోస్టులకు పీజీ పూర్తి చేసి బీఎడ్ కలిగి ఉండాలన్నారు. గతంలో ఆదర్శ పాఠశాలలో పని చేసిన ఉపాధ్యాయులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు.

హుస్నాబాద్‌లో..

హుస్నాబాద్, సెప్టెంబర్ 21: హుస్నాబాద్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో గంటల ప్రాతిపదికన పని చేసేందుకు ఉపాధ్యాయుడి నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ ఇంగ్లిష్, బీఈడీ విద్యార్హతతో పాటు టెట్‌లో క్వాలిఫై అయిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 24 లోపు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని, 25న డెమో, ఇంటర్వ్యూ ఉంటుందని తెలిపారు.

ఎస్‌జీఎఫ్ క్రీడల నిర్వహణకు విరాళం

మిరుదొడ్డి, సెప్టెంబర్ 21 : మండల కేంద్రంలో ఈ నెల 23 నుంచి 24వరకు ఆయా పాఠశాలల విద్యార్థులకు ఎస్‌జీఎఫ్ క్రీడలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్ రెడ్డి ఎస్‌జీఎఫ్ క్రీడలకు అయ్యే ఖర్చుల కోసం విరాళంగా ఎంఈవో జోగు ప్రభుదాస్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేషనలైజేషన్ జీవోను ఉపసంవరించుకోవాలి

మిరుదొడ్డి, సెప్టెంబర్ 21 : ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రేషనలైజేషన్ జీవోను తక్షణమే ఉపసంవరించుకోవాలని టీపీటీఎఫ్ మిరుదొడ్డి, అక్బర్‌పేట-భూంపల్లి మండలాల అధ్యక్షులు అందె రామచంద్రం, పెరుమాండ్ల శ్రీనివాస్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి ర్యాకం మల్లేశం, ఉపాధ్యాయులు, రాజయ్య, నాగరాజు, రవితేజ, రవి శేఖర్, దయాసాగర్ పాల్గొన్నారు.

ఇర్కోడ్‌లో బాలల హక్కులపై అవగాహన

సిద్దిపేట, సెప్టెంబర్ 21 : సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని ఇర్కోడ్ జెడ్పీ పాఠశాలలో బాలల రక్షణ, హక్కులపై బాలల సంరక్షణ విభాగం జిల్లా అధికారి కనకరాజు విద్యార్థులకు అవగాహన కల్పించారు. శనివారం జరిగిన సమావేశంలో బాల్య వివాహాలతో కలిగే అనర్థాలు, బాలల హక్కులు, సెల్ఫ్ అవేర్‌నెస్ తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మనువాద సిద్ధాంతాన్ని అమలు చేస్తున్న బీజేపీ

కొమురవెల్లి, సెప్టెంబర్ 21 : బీజేపీ మనువాద సిద్ధాంతాన్ని అమలు చేస్తూ మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూస్తున్నదని విజ్ఞానదర్శిని రాష్ట్ర కన్వీనర్ టీ.రమేశ్ అన్నారు. మహిళలను ఉన్నత విద్యకు దూరం చేసేందుకు ఎన్ఈపీ తీసుకొని వస్తున్నదన్నారు. విద్యలో వాస్తుశాస్త్రం, జ్యోతిష్యశాస్త్రం లాంటివి తీసుకొచ్చే కుట్ర చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనీకాంత్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మమత, జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్, కోకన్వీనర్ రమ్యదీపికా ఉన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

గజ్వేల్, సెప్టెంబర్ 21 : సిద్దిపేట, గజ్వేల్ రైలు మార్గాల్లో ఉన్న అన్ని గ్రామాలకు ఆయా రైల్వేస్టేషన్లకు ఆర్టీసీ బస్సుసౌకర్యం కల్పించాలని లోక్‌సత్తా రాష్ట్ర నాయకుడు బండారు రామ్మోహన్‌రావు కోరారు. శనివారం గజ్వేల్ రైల్వేస్టేషన్ ను సందర్శించిన అనంతరం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్‌కు బస్సుసౌకర్యంపై వినతిపత్రం అందజేశారు.

హుస్నాబాద్: బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ రజిత

కోహెడ : నివాళులర్పిస్తున్న నాయకులు

సిద్దిపేట టౌన్ :కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పద్మశాలి నేతలు

బాపూజీ ఆశయాలను కొనసాగిద్దాం

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిద్దామని పద్మశాలీ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని జిల్లాలోని పలు ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన తెలంగాణ ప్రాంతానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ నెట్‌వర్క్, సిద్దిపేట జిల్లా, సెప్టెంబర్ 21

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

చేర్యాల, సెప్టెంబర్ 21 : విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని హెచ్ఎం మేడిచెల్మి అయోధ్య అన్నారు. మండలంలోని ఆకునూరు ప్రాథమిక పాఠశాలలో శనివారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. విద్యార్థులను సరైన మార్గంలో నడిపించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తోల్ల రాజేశ్వరి, సభ్యుడు అశోక్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

కొమురవెల్లి, సెప్టెంబర్ 21 : మహిళ రక్షణకు ఉన్న చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు అన్నారు. శనివారం కొమురవెల్లిలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర విద్యార్థినుల శిక్షణ తరగతులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎన్ని చట్టాలు ఉన్న మహిళలపై దాడులు ఆగడం లేదన్నారు. మహిళల రక్షణ కోసం కఠినమైన చట్టాలు అమలు చేయాలన్నారు.

ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ ఎన్నిక

వర్గల్, సెప్టెంబర్ 21 : ఆర్యవైశ్య సంఘం వర్గల్ మండల కమిటీని ఎన్నుకొన్నారు. సంఘం మండల అధ్యక్షుడిగా నెంటూర్ గ్రామానికి చెందిన బ్రహ్మాండ్లపల్లి వెంకటయ్యగుప్తా తిరిగి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని అన్ని గ్రామాల ఆర్యవైశ్యులు శనివారం మండల కేంద్రంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వెంకటయ్యగుప్తాతో పాటు పాలకవర్గ కమిటీ సభ్యులను ఎన్నుకొని వారి అభినందించారు.

హుస్నాబాద్ : అండర్-14 బాలికల కబడ్డీ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన కేజీబీవీ హుస్నాబాద్ జట్టుకు బహుమతి ప్రదానం

జిల్లాలోని మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఎస్‌జీఎఫ్ క్రీడలు శనివారం ముగిసాయి. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్సీలు ఎమ్మెల్సీ యాదవరెడ్డి, రఘోత్తం రెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, డీఈవో శ్రీనివాస్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, మండల అధికారులు పాల్గొని విజేతలను అభినందించారు.

న్యూస్ నెట్‌వర్క్, సిద్దిపేట జిల్లా, సెప్టెంబర్ 21

రాష్ట్ర స్థాయి అవార్డుకు లచ్చపేట ఉపాధ్యాయుడు

నాగరాజు

దుబ్బాక, సెప్టెంబర్ 21 : దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు రాదారం నాగరాజుకు శాలివాహన విశిష్ట ప్రతిభా పురస్కారం దక్కింది. నాగరాజు సిద్దిపేట మండలం ఇర్కోడు మోడల్ స్కూల్‌లో